RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 113 | శుక్రవారం 28 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




## ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్..

- ఆటలు యువశక్తిని వెలికితీస్తాయి
- యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరం
- ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిధ్యం వహించట్లేదు
- దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదు
- యువ అథ్లెట్లతో ప్రధాని వర్చువల్ ఇంటరాక్షన్

2లో

దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు(గురువారం)నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్(డైలాగ్) కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిధ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు.



### గాలిస్తాం.. అనుమతించండి..
## చైనా అధికారులను అభ్యర్థించిన సద్గురు

నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతంలో సంభవించిన భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. టిబెట్‌లోని గ్యిరాంగ్ ప్రాంతంలో సంభవించిన వరదల్లో గల్లంతైన కైలాష్ మానస సరోవర్ యాత్రికుల ఆచూకీ కోసం ఆధ్యాత్మిక గురువు, ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. గ్యిరాంగ్‌కు వెళ్లి గాలింపు చర్యల్లో సహకరించేందుకు అనుమతించాలని చైనా అధికారులను ప్రత్యేక అనుమతి కోరారు. 2



### భారత్ సరిహద్దుల్లో చైనా
## వాటర్ బాంబ్.. శాస్త్రవేత్తల హెచ్చరిక..

నేపాల్‌లో తాజాగా సంభవించిన జలప్రళయం టిబెట్, నేపాల్ సరిహద్దు గ్రామాలు, పట్టణాలను ముంచెత్తింది. ఈ ప్రకృతి వైపరీత్యంలో 150 మందికి పైగానే మరణించారు. 1000 మందికి పైగా గల్లంతయ్యారు. సరిగ్గా ఈ సమయంలో భారత్ సరిహద్దుల్లో చైనా నిర్మిస్తున్న మైడాగ్ డ్యామ్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు భూగర్భ శాస్త్రవేత్తలు దీన్ని డ్యామ్ అని కాకుండా 'వాటర్ బాంబ్' అని పిలుస్తున్నారు. యార్లుంగ్ సాంగ్పో (భారత్‌లో బ్రహ్మపుత్ర) నదిపై చైనా 60,000 మెగావాట్ల సామర్థ్యంతో చైనా డ్యామ్ నిర్మిస్తోంది. 2



2

### అమెరికా వీసా
## అపాయింట్‌మెంట్లకు బ్రేక్.. భారతీయులపై ప్రభావమెంత?

అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగం చేయాలని లేదా అక్కడే కెరీర్ కొనసాగించాలని భావిస్తున్న భారతీయులకు మరోసారి అనిశ్చితి ఎదురైంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను నిలిపివేసి రీషెడ్యూల్ చేయనున్నట్లు అమెరికా తాజాగా ప్రకటించింది. అమెరికా కాన్సులర్ అధికారులకు కొత్త శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. వీసా దరఖాస్తుదారులను మరింత క్షుణ్ణంగా పరిశీలించడం, ముఖ్యంగా వారు అమెరికా ప్రభుత్వ ప్రజా సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉందా అనే అంశాన్ని అంచనా వేయడంపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

### ఏఐసీసీ పరిధిలో
## కొండా సురేఖ ఎపిసోడ్...


2

మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.


2

### వరదల ప్రభావం
## లేదు.. క్షేమంగా ఉన్నాం: సతీష్ రెడ్డి

భారీ వరదలతో నేపాల్ పరిసర ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఈ వరదల వల్ల వంద మందికిపైగా మరణించారు.

### వైద్యం పేరుతో మోసం.. నకిలీ
## వైద్యుల ఉచ్చులో పడొద్దు: సీపీ సజ్జనార్


2

వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నగరంలో ఇప్పటివరకూ 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. కనీస వైద్య పరిజ్ఞానం, విద్యార్హతలు లేకుండానే వైద్యులుగా చలామణి అవుతూ రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను విచక్షణారహితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. ఉందని హెచ్చరించారు.

### హరీశ్ రావు అరెస్ట్.. కాలినడకన
## పీఎస్‌కు మాజీ మంత్రి

2


జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు.

## నేపాల్ టూరిజం బోర్డు కీలక ప్రకటన.. గల్లంతైన వారిలో 178 మంది భారతీయులు..


2

# ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్..

## గాలిస్తాం.. అనుమతించండి.. చైనా అధికారులను అభ్యర్థించిన సద్గురు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నేపాల్–టిబెట్ సరిహద్దు ప్రాంతంలో సంభవించిన భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. టిబెట్‌లోని గ్యిరాంగ్ ప్రాంతంలో సంభవించిన వరదల్లో గల్లంతైన కైలాష్ మానస సరోవర్ యాత్రికుల ఆచూకీ కోసం ఆధ్యాత్మిక గురువు, ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. గ్యిరాంగ్‌కు వెళ్లి గాలింపు చర్యల్లో సహకరించేందుకు అనుమతించాలని చైనా అధికారులను ప్రత్యేక అనుమతి కోరారు. తమ బృందానికి చెందిన 80 మంది ఆచూకీ తెలియడం లేదని సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో 77 మంది యాత్రికులు గ్యిరాంగ్‌లోని ఇమ్మిగ్రేషన్ కేంద్రంలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా వరదలు రావడంతో వారితో సంబంధాలు తెగిపోయాయన్నారు. ప్రస్తుతం తాను సాగా ప్రాంతంలో ఉన్నానని, వరద ప్రభావిత గ్యిరాంగ్‌కు వెళ్లేందుకు అనుమతి లభిస్తే గల్లంతైన వారి కోసం గాలింపులో సహకరిస్తామని సద్గురు తెలిపారు. రెస్క్యూ సిబ్బంది చేస్తున్న సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కలిగించబోమని సద్గురు స్పష్టం చేశారు. తమవారి కుటుంబాలకు ఏదైనా సమాచారం అందించేందుకు, గాలింపు చర్యల్లో తమ వంతు సహాయం చేసేందుకు అనుమతించాలని చైనా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇషా ఫౌండేషన్ తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం 21 బృందాలు కైలాష్ యాత్రలో పాల్గొన్నాయి. వారిలో 495 మంది సురక్షితంగా తిరిగి వచ్చారు. 743 మంది టిబెట్‌లో, 148 మంది నేపాల్‌లో ఉండిపోయారు. వారిలో 77 మంది గ్యిరాంగ్ ఇమ్మిగ్రేషన్ కేంద్రంలో ఉండగా భారీ వరదలు ముంచెత్తాయి. దీంతో వారి గురించి సమాచారం లేకుండా పోయింది.

## భారత్ సరిహద్దుల్లో చైనా వాటర్ బాంబ్.. శాస్త్రవేత్తల హెచ్చరిక..

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

నేపాల్‌లో తాజాగా సంభవించిన జలప్రళయం టిబెట్, నేపాల్ సరిహద్దు గ్రామాలు, పట్టణాలను ముంచెత్తింది. ఈ ప్రకృతి వైపరీత్యంలో 150 మందికి పైగానే మరణించారు. 1000 మందికి పైగా గల్లంతయ్యారు. సరిగ్గా ఈ సమయంలో భారత్ సరిహద్దుల్లో చైనా నిర్మిస్తున్న మైడాగ్ డ్యామ్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు భూగర్భ శాస్త్రవేత్తలు దీన్ని డ్యామ్ అని కాకుండా 'వాటర్ బాంబ్' అని పిలుస్తున్నారు. యార్లుంగ్ సాంగ్పో (భారత్‌లో బ్రహ్మపుత్ర) నదిపై చైనా 60,000 మెగావాట్ల సామర్థ్యంతో చైనా డ్యామ్ నిర్మిస్తోంది. చైనా ఆధీనంలోని టిబెట్ అటానమస్ రీజియన్‌లోని ఈ ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ రీజియన్ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తాయి. ఒకవేళ డ్యామ్ నిర్మించాక భూకంపం ఏర్పడితే భారత్, బంగ్లాదేశ్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. భూకంపాల కారణంగా భారీ వరదలు ఏర్పడతాయి. అందుకే మైడాగ్ డ్యామ్ భారత్‌కు వాటర్ బాంబ్‌లాగా మారనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ ఆనకట్ట వల్ల ఈశాన్య రాష్ట్రాలకు ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. చైనా భూగర్భ శాస్త్రవేత్తలదీ అదే మాట..మైడాగ్ డ్యామ్ విషయంలో భారతీయులు మాత్రమే ఆందోళన చెందడం లేదు. చైనా భూగర్భ శాస్త్రవేత్తలూ ఈ ఆనకట్టపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది నిర్మిస్తున్న ప్రాంతంలో టెక్టోనిక్ ఫ్రాక్చర్ ( భూమి శిలా పొరలో పగులు ఏర్పడటం) ఉన్నట్టు వారు గుర్తించారు. అందుకే ఈ డ్యామ్ భద్రత అంశంలో ఆందోళన చెందుతున్నారు.

### భారత్‌కు నిజంగానే ముప్పు ఉందా..?

మైడాగ్ నిర్మాణంపై భారత్ ఆందోళనలను వ్యక్తం చేస్తోంది. దీని నిర్మాణం పూర్తయితే బ్రహ్మపుత్ర జలాలు చైనా ఆధీనంలోకి వెళ్లిపోతాయి. చైనా జలాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి ఒకేసారి విడుదల చేస్తే ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వరదలు ఏర్పడతాయి. మరోవైపు సమ్మర్ లాంటి సీజన్లలో చైనా అసలు జలాలనే విడుదల చేయకపోతే నీటి ఎద్దడి నెలకొంటుంది. అయితే ఈ ముప్పు నుంచి తప్పించుకోవడానికి భారత్ కూడా ఓ మెగా ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిందని సమాచారం. చైనా జలవిద్యుత్ ఉత్పత్తి కోసం 167 బిలియన్ డాలర్ల (దాదాపు 16 లక్షల కోట్ల) వ్యయంతో ఈ మైడాగ్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద డ్యామ్ త్రీ గోర్జెస్ ( అది కూడా చైనాలోనే ఉంది) కన్నా ఇది మూడు రెట్లు పెద్దది. 2033 నాటికి ఈ డ్యామ్ పూర్తి చేయాలని చైనా భావిస్తోంది.

## అమెరికా వీసా అపాయింట్‌మెంట్లకు బ్రేక్.. భారతీయులపై ప్రభావమెంత?

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగం చేయాలని లేదా అక్కడే కెరీర్ కొనసాగించాలని భావిస్తున్న భారతీయులకు మరోసారి అనిశ్చితి ఎదురైంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను నిలిపివేసి రీషెడ్యూల్ చేయనున్నట్టు అమెరికా తాజాగా ప్రకటించింది. అమెరికా కాన్సులర్ అధికారులకు కొత్త శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. వీసా దరఖాస్తుదారులను మరింత క్షుణ్ణంగా పరిశీలించడం, ముఖ్యంగా వారు అమెరికా ప్రభుత్వ ప్రజా సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉందా అనే అంశాన్ని అంచనా వేయడంపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఈ శిక్షణ కోసం కొన్ని వీసా అపాయింట్‌మెంట్లను మార్చుతున్నారు. ఇప్పటికే ఇంటర్వ్యూ తేదీలు పొందిన కొంతమంది దరఖాస్తుదారులకు కూడా అపాయింట్‌మెంట్లు రద్దు చేసి, కొత్త తేదీని తర్వాత తెలియజేస్తామని సమాచారం అందించారు. ఇటీవలి కాలంలో అమెరికాలో హెచ్–1బీ ఆమోదాల్లో భారతీయుల వాటా 70 శాతానికి పైగా ఉంది. ప్రస్తుతం అమెరికా యూనివర్సిటీలలో 3,30,000 మందికి పైగా భారతీయ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందువల్ల వీసా ఇంటర్వ్యూ తేదీలో ఆలస్యం విద్యార్థుల యూనివర్సిటీ జాయినింగ్ తేదీలను, ఉద్యోగుల జాబ్ ఆఫర్లు, రీలొకేషన్ ప్లాన్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే ఎఫ్–1 స్టూడెంట్ వీసాలు లేదా హెచ్–1బీ వర్క్ వీసాల జారీని పూర్తిగా నిలిపివేయలేదు. అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్‌లో అంతరాయం మాత్రమే ఏర్పడుతోంది. అమెరికా ఇప్పటికీ భారతీయ విద్యార్థులు, టెక్నాలజీ నిపుణులకు ముఖ్యమైన గమ్యస్థానంగానే ఉంది. అయితే వీసా స్క్రీనింగ్, హెచ్–1బీ ఖర్చులు, ఎంపిక విధానం, ఎఫ్–1 నిబంధనలు, అపాయింట్‌మెంట్ టైమ్‌లైన్లలో మార్పులు రావడంతో అమెరికా వెళ్లే ప్రణాళిక గతంలో కంటే మరింత జాగ్రత్తగా చేయాల్సిన అవసరం ఏర్పడింది.




### ఆటలు యువశక్తిని వెలికితీస్తాయి

### యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరం

### ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిథ్యం వహించట్లేదు

### దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదు

### యువ అథ్లెట్లతో ప్రధాని వర్చువల్ ఇంటరాక్షన్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి






దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు(గురువారం)నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్(డైలాగ్) కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అథ్లెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు.

### ఖేలో ఇండియా గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ

డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

## ఏఐసీసీ పరిధిలో కొండా సురేఖ ఎపిసోడ్...

### ఏ నిర్ణయమైన స్వాగతిస్తాం: మహేశ్ గౌడ్

నిజామాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనక నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## వరదల ప్రభావం లేదు.. క్షేమంగా ఉన్నాం: సతీష్ రెడ్డి

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారీ వరదలతో నేపాల్ పరిసర ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఈ వరదల వల్ల వంద మందికిపైగా మరణించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇక వందలాది మంది గల్లంతయ్యారు. వారిలో విదేశీయులు కూడా ఉన్నారు. ఆ జాబితాలో భారతీయులు కూడా ఉన్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. దీంతో భారత్‌లోని వారి కుటుంబ సభ్యులు తీవ్ర కలత చెందుతున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటికే రంగంలోకి దిగి వారి ఆచూకీ కోసం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో టిబెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి స్పందించారు. ఆయన బుధవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తాము వరదల్లో చిక్కుకోలేదన్నారు. తాము ఉన్న ప్రాంతంలో వరదల ప్రభావం లేదని తెలిపారు. తామంతా క్షేమంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్ చేరుకుంటామని సతీష్ రెడ్డి చెప్పారు.

## వైద్యం పేరుతో మోసం.. నకిలీ వైద్యుల ఉచ్చులో పడొద్దు: సీపీ సజ్జనార్

హైదరాబాద్,

వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నగరంలో ఇప్పటివరకూ 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. కనీస వైద్య పరిజ్ఞానం, విద్యార్హతలు లేకుండానే వైద్యులుగా చలామణి అవుతూ రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను విచక్షణారహితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇష్టారీతిన ఇంజెక్షన్లు, సెలైన్లు ఎక్కించడం ద్వారా రోగుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని, సరైన వైద్యం అందకపోతే ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నకిలీ వైద్యుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. క్లినిక్ లేదా ఆసుపత్రి రిసెప్షన్ వద్ద ఐవీఎూ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉందో లేదో పరిశీలించాలని, వైద్యుల బోర్డుపై పేరు, విద్యార్హతలతో పాటు ఖావీజ రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వైద్యుడి అర్హతలపై అనుమానం ఉంటే శీఅశ్రీఐఅవ్ంఎ.ఱఅలోని డాక్టర్ సెర్చ్ ద్వారా వివరాలు పరిశీలించాలని సూచించారు. ఖావీజ రికార్డుల్లో వివరాలు కనిపించకపోతే వైద్యుడి అర్హతపై అనుమానించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చికిత్సపై సందేహం ఉంటే అర్హత కలిగిన మరో వైద్యుడి వద్ద సెకండ్ ఒపీనియన్ తీసుకోవాలని, నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీపీ కోరారు. నకిలీ వైద్యులపై నిఘా, కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## హరీశ్ రావు అరెస్ట్.. కాలినడకన పీఎస్‌కు మాజీ మంత్రి

హనుమకొండ,

: జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి




అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. మాజీ మంత్రిని వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

### ఉద్యోగులతో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదు: హరీశ్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే 15 శాతం కమిషన్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మెరుగైనృా=జ ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి భట్టిని కలవాలంటే సెల్‌ఫోన్ కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసింది ఆరోపించారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు రోడ్డెక్కుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఉద్యోగ సంఘాల నాయకులను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని, ఉద్యోగులతో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదని హెచ్చరించారు. టీఎన్జీవో యూనియన్ రాష్ట్ర నాయకులు ఎవరైనా మాట్లాడితే విజిలెన్స్, ఏసీబీ కేసులు పెట్టి ఉద్యోగ సంఘాలను రేవంత్ సర్కార్ బ్లాక్ మెయిల్ చేస్తోందని హరీశ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయని.. అందుకే ఉద్యోగులతో పెట్టుకుంటున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరఫున గళం వినిపిస్తామని చెప్పారు. ఉద్యోగుల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హరీశ్ రావు పేర్కొన్నారు.

## మేయర్ ఉమారాణిని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు

నిజామాబాద్ నగరంలోని కసాబ్ గల్లీ (49వ డివిజన్)లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి కూరగాయల ఉమారాణి గారిని టీఎ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు పరామర్శించారు. ఇటీవల మేయర్ కూరగాయల ఉమారాణి గారి మాతృమూర్తి పరమపదించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం కసాబ్ గల్లీలోని మేయర్ నివాసానికి వెళ్లిన మహేష్ కుమార్ గౌడ్ గారు, వారి



కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాతృమూర్తి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు.

అన్వేషనేత్రం




ఈరోజు హనుమకొండ ఖఝెజూ గారిని మర్యాదపూర్వకంగా జిల్లా రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది ఓరుగల్లు దళిత చైతన్య సదస్సు కొరకు ఖఝెజూ గారి పర్మిషన కలిసిన వారిలో హన్మకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆరూరి సాంబయ్య చేపూరి చిరంజీవి రాష్ట్ర వైస్ చైర్మన్ చేపూరి వినోద్ ంఎ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడవటి రవి కాంటెస్ట్ కార్పోరేటర్ తదితరులు పాల్గొన్నారు.




తుంగతుర్తి శాసనసభ్యులు గౌ,, శ్రీ మందుల సామేలు గారిని హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ాూ×ణజ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి గారు,3వ, 5వ వార్డు సభ్యులు ముక్కెర్ల మత్స్యగిరి గారు,వంగూరి శ్రీకాంత్ గారు , ముక్కెర్ల నరేష్ గారు జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు జినుకల పరుశరాములు గారు ,యూత్ కాంగ్రెస్ నాయకులు తొంట నరేందర్ గారు, ముక్కెర్ల శ్రీకాంత్ గారు,పావిరాల రాంబాబు గారు,జిట్ట ప్రసాద్ గారు,భూమ సిద్దు గారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# ఆగస్టు 30 దళిత చైతన్య సభ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

హనుమకొండ: ఆగస్టు 30న హయగ్రీవాచారి గ్రౌండ్‌లో నిర్వహించనున్న "ఓరుగల్లు కాంగ్రెస్ పార్టీ దళిత చైతన్య సభ" ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కమిటీ బుధవారం పరిశీలించారు. అనంతరం కాకతీయ హరిత హోటల్‌లో సమావేశమై సభ విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం



షెడ్యూల్, రూట్ మ్యాప్స్, కల్చరల్ ప్రోగ్రామ్స్, బాణాసంచా, ఫ్లెక్సీలు, ర్యాలీ కార్యక్రమం, జన సమీకరణ తదితర అంశాలపై చర్చించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కమిటీ ముఖ్యులు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ అరూరి సాంబయ్య, జిల్లా కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా నుంచి రాష్ట్ర కమిటీలో వివిధ బాధ్యతల్లో ఉన్న రెస్పాన్సిబిలిటీ పర్సన్స్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆగస్టు 30న నిర్వహించనున్న దళిత చైతన్య సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, పెద్ద సంఖ్యలో ప్రజలను సభకు తరలించాలని నాయకులు పిలుపునిచ్చారు.




మాసనగారి నాగరాజు మాదిగ.
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ాజ విభాగం రాష్ట్ర కార్యదర్శి.
ఉమ్మడి మెదక్ జిల్లా అందోలు నియోజకవర్గం.
జై కాంగ్రెస్ జై భీమ్ జై భారత్




నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన సాగర్ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి గారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని ఆయన అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టాల్లో అండగా నిలబడతాననే భరోసా, సుఖాల్లో కలిసి ఆనందించాలనే ఆప్యాయత, ఎన్ని పరిస్థితులు ఎదురైనా ఒకరికొకరు తోడుగా ఉండాలనే నమ్మకమే రాఖీ పండుగ స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు.




ఈరోజు వీ౹ూూ సీనియర్ నాయకులు కందుల శంకర్ మాదిగ గారి కుమారుని వివాహానికి హాజరైన వీ౹ూూ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌ శ్రీ మేడి పాపన్న మాదిగ గారు నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంట సుదర్శన్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సంగీ స్వామి మాదిగ, రాష్ట్ర యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ కాసగల్ల రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్ మాదిగ గారు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మహేందర్, కలకుంట్ల రమేష్,ఆలేరు మండల అధ్యక్షులు ముద్దె పాక కృష్ణ, జిల్లా నాయకులు ముదపాక రత్నాకర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# విరాహత్ అలీని పరామర్శించిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ బాధ్యులు



**గజ్వేల్:ఆగస్టు27**

మాతృ వియోగానికి గురైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీని గురువారం ఉదయం గజ్వెల్ పట్టణంలోని ఆయన నివాసంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ బాధ్యులు పరామర్శించి, బషారత్ ఉన్నిసా బేగం మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సాక్షి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సిరిగిరి విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వరికుప్పల రమేష్, ఉపాధ్యక్షుడు ఎ. రాజేష్ లు విరాహత్ ను పరామర్శించి ఓదార్చారు.







అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ ??
ప్రేమ, ఆప్యాయతలతో ఈ బంధం ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలవాలి.
ప్రతి ఇంటా ఆనందం, సంతోషం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... రక్షాబంధన్ శుభాకాంక్షలు! ??
–గడ్డం సాగర్ రెడ్డి



**సూర్యాపేట నియోజకవర్గం**

సూర్యాపేట పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం గారి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు



మన 29 డివిజన్ లైన్ వాడకు చెందిన సాయి రామ్ వివాహ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ కౌన్సిలర్ మహ్మద్ ఇంతియాజ్ అలీ గారు



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# చక్కెరతో చిక్కులు



చక్కెర ధర నెల రోజుల్లోనే దాదాపు 16 శాతం పెరిగింది.. అది వంటింటి బడ్జెట్‌పై పడే అదనపు భారంగా మాత్రమే కాక నిత్యావసర ధరల సూచీని ప్రస్ఫుటం చేస్తున్నది. దీంతో దేశంలో చక్కెర సరఫరా వ్యవస్థలో ఏదైనా లోపం మొదలైందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. కృత్రిమ కొరత భయం మార్కెట్ ను కుదిపేస్తోందా? అన్న ప్రశ్ననూ లేవనెత్తుతోంది. పండుగల సీజన్ ముంచుకొస్తున్నవేళ ఈ ధరల పెరుగుదల సామాన్యుడి ఖర్చులకే కాదు.. మిఠాయి దుకాణాలు, బేకరీలు, హోటళ్లు, ఆహార పరిశ్రమలపైనా ప్రభావం చూపే పరిస్థితిని తెచ్చిపెడుతోంది. భారత్ ప్రపంచంలోనే అగ్రశ్రేణి చక్కెర ఉత్పత్తిదారుల్లో ఒకటి. అలాంటప్పుడు ధర పెరుగుతోందంటే దేశంలో చక్కెర నిల్వలు అయిపోయాయని అర్థం కాదు. అసలు చిక్కు చక్కెర ఎంత ఉందన్న దాని కంటే.. అది ఎక్కడ ఉంది, మార్కెట్లోకి ఎంత వస్తోంది, ఎప్పుడు వస్తోంది అన్నదాంట్లో ఉంది. గోదాముల్లో ఉన్న నిల్వలు, వినియోగదారుడికి దుకాణంలో అందుబాటులో ఉన్న సరుకు ఒకటేనని భావిస్తే మార్కెట్ అసలు స్వరూపం అర్థం కాదు. ధరలు ఇంకా పెరుగుతాయన్న అంచనా డిమాండ్‌ను పెంచుతోంది. వ్యాపారి ముందుగానే సరుకు దాచుకుంటాడు. పెద్ద కొనుగోలుదారు అవసరానికి మించి కొనేస్తాడు. దాంతో మార్కెట్లో రొటేట్ అవాల్సిన సరుకు తగ్గుతుంది. లభ్యత తగ్గడంతో ధర పెరుగుతుంది. ధర పెరగడంతో మరింత మంది నిల్వ చేసేందుకు పరుగులు తీస్తారు. ఇలా నిజమైన కొరత లేకున్నా.. కొరత వాతావరణం తయారవుతుంది. చక్కెర ధరల తాజా పెరుగుదలలో ఈ మానసిక ప్రభావాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అయితే ఉత్పత్తి పరిస్థితి సానుకూలంగానే ఉందని చెప్పలేం. దేశంలోని ప్రధాన చెరకు సాగు ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకల్లో వాతావరణ పరిస్థితులు పంట దిగుబడిపైనా, చక్కెర రాబడిపైనా ప్రభావం చూపాయి. కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు పంట నాణ్యతను దెబ్బతీశాయి. వాతావరణ మార్పులతో వ్యవసాయ ఉత్పత్తి అంచనాలే అనిశ్చితంగా మారుతున్న కాలంలో ఇది చిన్న విషయం కాదు. అంచనాల కంటే ఉత్పత్తి తగ్గితే.. సాధారణ డిమాండ్‌ను తట్టుకునే అదనపు నిల్వలూ తగ్గిపోతాయి. ఉత్పత్తిలో కొంత భాగం ఇథనాల్కు మళ్లుతుండటంతో చక్కెరకు అందుబాటులో ఉండే ముడిసరుకు తగ్గుతోందన్న వాదన ఉంది. కానీ ప్రస్తుత ధరల పెరుగుదలకు ఇథనాల్ విధానాన్నే కారణంగా చూపడం అంత సులభం కాదు. ఇథనాల్ ఉత్పత్తిలో ధాన్యం వాటా పెరిగింది. చక్కెర నుంచి ఇథనాల్‌కు మళ్లించే వాటాలో కూడా మార్పులు వచ్చాయి. కాబట్టి చక్కెర ధరల సమస్యను ఒకే కారణానికి కట్టిపడేయకుండా.. ఉత్పత్తి, నిల్వలు, డిమాండ్, వాతావరణం, మార్కెట్ ధోరణులు, ప్రభుత్వ వాణిజ్య విధానాలను కలిపి చూడాలి. ధరలు అదుపు తప్పకుండా ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. దిగుమతులకు వెసులుబాటు కల్పించడం, నిల్వలపై పరిమితులు విధించడం, మార్కెట్‌ను నిశితంగా గమనించడం వంటి చర్యలు తక్షణ ఉపశమనాన్ని ఇవ్వవచ్చు. అయితే దిగుమతులు కూడా మందులాంటివే.. మోతాదు మించితే మరో సమస్య. చౌకగా విదేశీ చక్కెర పెద్ద ఎత్తున మార్కెట్లోకి వస్తే దేశీయ ధరలు ఒక్కసారిగా పడిపోవచ్చు. దాంతో ఇప్పటికే ఆర్థిక ఒత్తిడిలో ఉన్న చక్కెర మిల్లులు మరింత ఇబ్బందుల్లో పడతాయి. చివరకు చెరకు రైతులకు చెల్లింపులు ఆలస్యమయ్యే ప్రమాదం ఉంటుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకే రాష్ట్రంలోనూ ప్రాంతాన్ని బట్టి చక్కెర ధరల్లో తేడా కనిపిస్తోంది. అధికారిక సగటు ధర ఒకటిగా ఉన్నా.. వినియోగదారుడు దుకాణంలో చెల్లించే ధర మరోలా ఉండొచ్చు. రవాణా ఖర్చు, స్థానిక సరఫరా, వ్యాపారి మార్జిన్ వంటి కారణాలతోపాటు మధ్యలో నిల్వ చేస్తున్న వారి వ్యవహారం కూడా దీనిపై ప్రభావం చూపుతుంది. ఒక మార్కెట్ నుంచి మరో మార్కెట్‌కు ధరల్లో పెద్ద తేడా ఉంటే.. సమస్య కేవలం ఉత్పత్తిలో లేదని అర్థం. హైదరాబాద్, విజయవాడ, వరంగల్, కర్నూలు వంటి నగరాల్లో చక్కెర ధర పెరుగుదల ప్రభావం మరింత వేగంగా కనిపించే అవకాశం ఉంది. మిఠాయి దుకాణాలు, బేకరీలు, క్యాటరింగ్ సంస్థలు, హోటళ్లు.. అన్నింటికీ చక్కెర ఒక ముఖ్యమైన ముడిసరుకు. పెద్ద వ్యాపార సంస్థలు కొంతవరకు అదనపు ఖర్చును భరించగలిగినా.. చిన్న దుకాణాలకు ఆ అవకాశం తక్కువ. ఖర్చు పెరిగితే ధర పెంచాలి; ధర పెంచితే వినియోగదారుడు వెనక్కి తగ్గుతాడు. ధర పెంచకుండా ఉంటే లాభం తగ్గుతుంది. చిన్న వ్యాపారికి ఇది రెండువైపులా ఇబ్బందే. వినాయక చవితి నుంచి దసరా, దీపావళి వరకు మిఠాయిల వినియోగం పెరుగుతుంది. సహజంగానే చక్కెరకు డిమాండ్ పెరుగుతుంది. సీజన్ కారణంగా ధరలో కొంత కదలిక ఉండటం అసాధారణం కాదు. కానీ ఆ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని నిల్వలు దాచిపెట్టి ధరలను పెంచితే అది మార్కెట్ సహజ స్వభావం కాదు.. కృత్రిమ ఒత్తిడి. ఇక్కడే ప్రభుత్వ పర్యవేక్షణకు ప్రాధాన్యం పెరుగుతుంది. ధరలు పెరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే.. ఉత్పత్తి అంచనాలు తగ్గుతున్నాయా, గోదాముల్లో నిల్వలు ఎంత ఉన్నాయి, మార్కెట్లోకి రోజూ ఎంత సరుకు వస్తోంది, ఎక్కడైనా అసాధారణంగా నిల్వలు పెరుగుతున్నాయా అన్న విషయాలను ముందుగానే గుర్తించే వ్యవస్థ అవసరం. కొరత కనిపించిన తర్వాత స్పందించడం కంటే.. కొరత వచ్చే సూచనలు కనిపించినప్పుడే చర్యలు మొదలైతే వినియోగదారుడిపై భారాన్ని తగ్గించవచ్చు. అయితే వినియోగదారుడి ప్రయోజనాన్ని కాపాడటమంటే రైతు ప్రయోజనాన్ని పక్కన పెట్టడం కాదు. చెరకు రైతుకు గిట్టుబాటు ధర రావాలి. మిల్లులు నిలదొక్కుకుని రైతులకు బకాయిలు సకాలంలో చెల్లించే పరిస్థితి ఉండాలి.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

### చైనా జిడిపి పెరగొచ్చు

### ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది. ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

### అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


### 50 శాతం సుంకాలు చాలా భారమే

### నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్డ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ. 9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ. 9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ. 1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ. 1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ. 2,700 పెరిగి రూ. 1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# బీజేపీకి విద్యార్థుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు -- హెచ్.ఆర్. మోహన్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రామ్‌చందర్ రావు గారికి ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై



గానీ, విద్యార్థుల హక్కులపై గానీ మాట్లాడే నైతిక హక్కు లేదు.దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో "దిమాగీ నక్సల్స్" అనే వ్యాఖ్యను ఉపయోగించడం దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసింది. ప్రతిపక్ష పార్టీలు ఈ వ్యాఖ్యను తీవ్రంగా విమర్శించాయి, కాగా కేంద్ర ప్రభుత్వం అది ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి కాదని వివరణ ఇచ్చింది.విద్యార్థుల సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ, తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో విద్యా రంగాన్ని ఎంత బలోపేతం చేశారో ముందుగా చెప్పాలి. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీజేపీపైనే ఉంది.అందువల్ల, విద్యార్థుల భవిష్యత్తుపై నిజమైన చిత్తశుద్ధి లేని బీజేపీ నేతలు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై రాజకీయాలు చేయడం మానుకోవాలి. విద్యార్థుల హక్కులు, ఉన్నత విద్యకు అవకాశాలు, ప్రభుత్వ బాధ్యతలపై నిర్మాణాత్మక చర్చ జరగాలి గానీ, అవకాశవాద రాజకీయాలు కాదు.

-- హెచ్.ఆర్. మోహన్ అధికార ప్రతినిధి,
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ప్రాజజ)

# రాజకీయాలను దాటిన అనుబంధం: ములుగు గడ్డపై ఆదర్శంగా నిలిచిన 'అక్కా-తమ్ముళ్ల' బంధం

**మంత్రి సీతక్క, అశోక్ అన్న అనుబంధంపై శివ గాజుల భావోద్వేగ సందేశం**

**రక్షాబంధన్ సందర్భంగా ఇరువురికీ ప్రత్యేక శుభాకాంక్షల వెల్లువ**

(ములుగు–
రాజకీయాలు, పదవులకు అతీతంగా నిర్మలమైన అనుబంధంతో ములుగు గడ్డపై ఆదర్శంగా నిలిచారు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మరియు ఆమెకు అడుగడుగునా అండగా నిలుస్తున్న తమ్ముడు అశోక్ అన్న. రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని వీరిద్దరి పవిత్ర అనుబంధాన్ని కొనియాడుతూ శివ గాజుల సోషల్ మీడియా వేదికగా రాసిన భావోద్వేగ సందేశం నియోజకవర్గ వ్యాప్తంగా తీవ్రంగా



ఆకట్టుకుంటోంది.

పదవుల కోసం కాదు ఈ బంధం:

రక్తసంబంధం కాకపోయినా అంతకంటే గాఢమైన అనుబంధం వారిదని, అక్క గెలుపే తన గెలుపుగా భావించి అడుగడుగునా అండగా నిలిచిన తమ్ముడు అశోక్ అని ప్రశంసించారు. ఎన్ని విమర్శలు వచ్చినా, ఎదురుగాలులు వీచినా "నా అక్క సీతక్క గెలవాలి" అనే ఒక్క సంకల్పంతో పోరాటాన్ని ఊపిరిగా మార్చుకున్న నిస్వార్థమైన తమ్ముడి మనస్తత్వం ఆయనదని కొనియాడారు.

అక్క ప్రేమకు ప్రతిరూపం సీతక్క:

అదే సమయంలో "నా తమ్ముడు అశోకు..." అని ప్రేమగా పిలిచే సీతక్క హృదయం, తమ్ముడి వెంటే తానూ ఉన్నానని, అతని కుటుంబానికి రక్షగా నిలుస్తానని చెప్పే అక్క ప్రేమకు ప్రతిరూపమని పేర్కొన్నారు. సీతక్కకు అశోక్ కేవలం పార్టీ నాయకుడు లేదా సహచరుడు మాత్రమే కాదని, కంటికి రెప్పలా చూసుకునే సొంత తమ్ముడని స్పష్టం చేశారు.

ఒకరి విజయానికి మరొకరి పోరాటం, ఒకరి అడుగుకు మరొకరి అండగా నిలుస్తున్న వీరి అనుబంధం నమ్మకానికి నిలువెత్తు నిదర్శనమని, కాలం మారినా పదవులు మారినా తరతరాలు నిలిచిపోయే ఈ అక్కా-తమ్ముళ్ల బంధం ములుగు గడ్డపై ఎప్పటికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఇరువురికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

-- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ







తెలంగాణ రాష్ట్రములో బిఎస్పీ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగుతూ, రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సర కాలాన్ని సమర్థవంతంగా పూర్తి చేసుకున్న బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌ.శ్రీ. ఇబ్రాం శేఖర్ గారికి తెలంగాణ బహుజనుల తరపున హార్దిక శుభాకాంక్షలు.
??????

గ్యార మల్లేష్
బహుజన్ సమాజ్ పార్టీ
రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి



ఈరోజు రెయిన్ బో కన్వెన్షన్ హాల్ హైదరాబాద్ నాగోల్లో జరిగిన అడ్డగూడూర్ మండలం ధర్మారం గ్రామనికి చెందిన సర్పంచ్ మేకల మేరి ఆనంద్ గారు కూతురు నిశ్చితార్థ వేడుకకు హాజరై, నూతన వధూవరులను నిండునూరేళ్ళు పిల్లపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించిన .

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు





తుంగతుర్తి శాసనసభ్యులు గౌ×× శ్రీ మందుల సామేలు
గారి తేదీ: 28.08.2026 శుక్ర వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

1. మధ్యాహ్నం 3.00 గంటలకు నూతన్ కల్ మండల కేంద్రంలోని స్టేడియం సభా స్థలం వద్ద శనివారం నాడు అనగా తేదీ. 29.08.2026 నాడు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లచే సీలింగ్ భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం ఉన్నందున అట్టి సభను జయప్రదం చేయుట కొరకు తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి స్టేడియం స్థలం దగ్గర జరిగే ప్రెస్ మీట్ లో పాల్గొంటారు.




# డ్రైవర్ ప్రమాద భీమా 5లక్షల రూపాయల చెక్కును అందజేసిన - మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ గారు






**సూర్యాపేట జిల్లా: తుంగతుర్తి నియోజకవర్గం:**

మద్దిరాల మండల కేంద్రానికి చెందిన కొడవళికంటి యాకయ్య అనే ట్రాక్టర్ డ్రైవర్ పొలం దున్నుతుండగా ట్రాక్టర్ పల్టీ కొట్టి మీద పడటంతో మృతి చెందడంజరిగింది. ఈరోజు వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 2015 వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద భీమా నుండి మంజూరు అయిన ?5,00,000/- (ఐదు లక్షల) రూపాయల చెక్కును మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గారు భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ ఇంచార్జి గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కొడవళికంటి యాకయ్య భార్య కవితకు అందజేసారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి గారు మాట్లాడుతూ..కెసిఆర్ గారు డ్రైవర్ ప్రమాద భీమా ను 2015 వ సంవత్సరంలో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 23 లక్షల మంది ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లను దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ట్రాన్స్పోర్ట్ డ్రైవర్కి ఈ భీమా వర్తిస్తుంది. ఇందులో ఆటో డ్రైవర్లు కార్ డ్రైవర్స్ లారీ డ్రైవర్స్ అందరికీ పథకం వర్తిస్తుంది. దీనివల్ల ఎవరైనా డ్రైవర్ ప్రమాదంలో చనిపోతే వారి ఆ కుటుంబం రోడ్డు మీద పడకూడదని ఈ భీమా ఆ కుటుంబానికి ఆర్థిక.వెసులుబాటు కల్పించే విధంగా తోడ్పడుతుందని కేసీఆర్ గారు భావించడం జరిగింది ఈ పథకాన్ని 2015 నుండి 2024 వరకు కొనసాగించడం జరిగింది. అబ్బదపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పథకాన్ని రద్దు చేయడం జరిగింది . దీనివల్ల రవాణా రంగమే తన ఉపాధిగా భావించే డ్రైవర్ సోదరులు ఎవరైనా రోడ్డు ప్రమాదానికి గురై మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చి దాదాపు రెండున్నర ఏళ్ళు గడిచిన ముఖ్యమంత్రి గాని రవాణా శాఖ మంత్రి గాని,కార్మిక శాఖ మంత్రి గాని ఇట్టి భీమా పథకము గురుంచి ఎలాంటి సమావేశంనిర్వహించిందేలేదు. డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్నెస్,రిజిస్ట్రేషన్,టాక్స్ ల ద్వారా వేల రూపాయలు వెహికిల్ ఓనర్స్,డైవర్స్ నుండి వసూలు చేస్తున్న ప్రభుత్వం రవాణా రంగంను నమ్ముకున్న డ్రైవర్లకు మొండి చెయ్యి చూపిస్తుంది అదేవిధంగా ఆటో డైవర్ల భృతి క్రింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల పార్టీ అధ్యక్షులు ఎస్కె రజాక్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకెపెల్లి రఘునందన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కళ్ళేట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని సోమేశ్, దావుల వీరప్రసాద్, బెజ్జంకి శ్రీరాం రెడ్డి పోలుమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు రేసు వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు నల్ల మధు రెడ్డి పాతూరి లింగారెడ్డి,ఏలేటి మల్లారెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :27 ( అన్వేషనేత్రం ):**

సమాజంలో చైతన్యం తీసుకొస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుంచు లింగన్న, అన్నారు. కళాకారులు వివిధ వేషాధారణలో పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో గురువారం తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు అధ్యక్షతన ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు.సమాజంలో రోజురోజుకీ కనుమరుగవుతున్న కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలని కళలనే నమ్ముకొని వృత్తిగా కొనసాగిస్తున్న కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత కళాకారులపై ఉందని చెప్పారు. ప్రభుత్వ కళాకారులకు ఐడి కార్డ్స్,ఉచిత బస్సు పాస్ సౌకర్యం, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, హెల్త్ కార్డ్స్ ప్రభుత్వ కార్యక్రమాల్లో అవకాశం కల్పించి, కళలనే వృత్తిగా జీవనం కొనసాగిస్తున్న కళలను బతికించి వారికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాటి నుంచి కళలకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్, బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు వీరు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల నాగార్జున, కోశాధికారి చింతకుంట్ల వీరన్న, మహిళా అధ్యక్షురాలు ఆకారపు జయ, మహిళా ప్రధాన కార్యదర్శి వెన్న కవిత, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగర సైదులు, నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాణి, కళాకారుల తదితరులు పాల్గొన్నారు.



తేదీ:27-08-2026 రోజున మన చిన్ననాటి మిత్రుడు మడిపెల్లి వాస్తవ్యులు.సిరబోయిన వెంకట నారాయణ గారి కుమారుడు చిరంజీవి క్షితేష్ చి :ల :సౌ :శ్రీనిధి వివాహ మహోత్సవమునకు వారి యొక్క చిన్ననాటి స్నేహితులం పెద్దగాని సోమయ్య, పెండెం రమేష్, చిట్యాల వెంకన్న, కల్లూరి నాగేంద్ర చారి, మాచర్ల శంకర్, దీకొండ వెంకటయ్య, తవిసి బుచ్చన్న మేము అందరం నూతన వధూవరులను ఆశీర్వదించి వారితో ఫోటోకు ఫోజు ఇచ్చిన శుభ సందర్భం

# పెదగాని సోమక్క గారి కుటుంబాన్ని లిపరామర్శించిన లి లిడోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ గారు

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమన్న గారి మాతృమూర్తి పెదగాని సోమక్క గారు ఇటీవల వృద్ధాప్యంతో పరామపదించినారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది



# జైలు భద్రతకు పటిష్ఠ చర్యలు

## నల్లగొండ జిల్లా జైలును పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్





నల్లగొండ, ఆగష్టు 27 ( అన్వేషనేత్రం ప్రతినిధి ): నల్లగొండ జిల్లా జైలును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జైలు సూపరింటెండెంట్‌తో కలిసి జైలు పరిసరాలు, భద్రతా కేంద్రాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, సిబ్బంది విధులు, భద్రతా విధానాలను పరిశీలించి ముందస్తు చర్యలపై సమీక్షించారు. జైలు పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. భద్రతా కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోటుపాట్లను గుర్తించిన వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించేలా ముందస్తు కార్యాచరణ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జైలులో భద్రతకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిరంతరం సమీక్షించాలని తెలిపారు. పోలీసు, జైలు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ పేర్కొన్నారు. పరస్పరం సమాచారాన్ని పంచుకుంటూ సమన్వయంతో వ్యవహరించడం ద్వారా జైలు భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని సూచించారు. జైలు సిబ్బంది క్రమశిక్షణ, అప్రమత్తతతో విధులు నిర్వహించడంతోపాటు భద్రతా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సందర్శనలో జైలు సూపరింటెండెంట్, జైలు అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలి

**మహా ధర్నాకు కదిలి వచ్చిన ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల లోకం**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 27( అన్వేషనేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్యవేదిక టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మారం జగదీష్ అలాగే సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఇచ్చిన దశల వారి పోరాటంలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి జేఏసీ జిల్లా బాధ్యులు దున్న శ్యామ్ మరియు సెక్రటరీ జనరల్ భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ల సంఘాల నాయకులు కార్యకర్తలు వేలాదిగా ధర్నాలో పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



**హైదరాబాద్ :-**

రాయదుర్గ్ లో జరిగిన సోమాగాని విద్యసాగర్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను నిండునూరేళ్ళు పిల్లపాపలతో సుఖసంతోషాలతోఉండాలని ఆశీర్వదించిన., తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు




నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని ఆయన అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టాల్లో అండగా నిలబడతాననే భరోసా, సుఖాల్లో కలిసి ఆనందించాలనే ఆప్యాయత, ఎన్ని పరిస్థితులు ఎదురైనా ఒకరికొకరు తోడుగా ఉండాలనే నమ్మకమే రాఖీ పండుగ స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు.



**నకిరేకల్ :-**

నకిరేకల్ మున్సిపాలిటీ 05వ వార్డులో శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు భక్తులకు అందాలని , ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,ఆయు, అరోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నిక అయినా కాంపాటి శ్రీనివాస్ గారు ....... ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా..... కాంపాటి శ్రీనివాస్ గారు........

?సూర్యాపేట జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా కోదాడ పట్టణానికి చెందిన కాంపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. గురువారం కోదాడలో స్థానిక శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్,పద్మావతి రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ?ఈ సందర్భంగా కాంపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి ఉత్తమ్ గారికి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం జరిగేలా, చట్ట ప్రకారం వారికి అందాల్సిన సహాయ పునరావాస చర్యలు సక్రమంగా అమలు జరిగేలా తన వంతు కృషి చేస్తానని బాధితులకు అండగా ఉంటూ కమిటీ లక్ష్యాల సాధనకు శ్రమిస్తానని శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. కాగా శ్రీనివాస్ నియామకం పట్ల పలువురు నాయకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.....






చింతల నిర్మల రెడ్డి MA B.Ed
టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,మహిళా విభాగం Chintala Nirmala Reddy

ఏ నిరుపేద ఇల్లు కూడా అంధకారంలో ఉండకూడదనే లక్ష్యంతో మన ప్రజా ప్రభుత్వం.. అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందిస్తూ ప్రతీ ఇంటా వెలుగులు నింపుతుంది.
మన గృహ జ్యోతి - మన ప్రజా ప్రభుత్వం
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్


# నర్సింగ్ సిబ్బంది ఆందోళనకు సంపూర్ణ మద్దతు.. రాష్ట్ర అధ్యక్షురాలు వల్లదాసు భూలక్ష్మి

**నల్లగొండ,ఆగష్టు 27 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నల్లగొండ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది చేపట్టిన ఆందోళనకు తెలంగాణ ఆల్ నర్సెస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బుధవారం సాయంత్రం ఆసుపత్రికి చేరుకున్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు





వల్లదాసు భూలక్ష్మి నర్సింగ్ సిబ్బందిని కలిసి నైతిక మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాత్రింబవళ్లు రోగులకు సేవలందిస్తున్న నర్సింగ్ సిబ్బందితో అనుచిత పదజాలం ఉపయోగించడం, వారిపై ఒత్తిడి తీసుకురావడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఒకే నెలలో 14 మంది నర్సింగ్ సిబ్బందికి జారీ చేసిన వివరణ కోరిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న నర్సింగ్ సిబ్బందికి తాగునీరు, దుస్తులు మార్చుకునే గది, మరుగుదొడ్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. పని ప్రదేశంలో భద్రత కల్పించడంతోపాటు ప్రతి చిన్న విషయానికీ వివరణ కోరుతూ ఉత్తర్వులు జారీ చేయడం, వారాంతపు సెలవులను నిలిపివేయడం వంటి చర్యలను మానుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. నర్సింగ్ సిబ్బంది ఆందోళనకు దారితీసిన అంశాలపై పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధిత నర్సింగ్ సిబ్బందికి న్యాయం చేయాలని తెలంగాణ ఆల్ నర్సెస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

# రోడ్లపై పశువులను వదిలితే చర్యలు.. కమిషనర్ బి. వంశీకృష్ణ

**నల్లగొండ, ఆగష్టు 27 ( అన్వేషనేత్రం ప్రతినిధి )**



నల్లగొండ నగరంలో రోడ్లపై పశువులను విచ్చలవిడిగా వదిలే యజమానులపై చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ బి. వంశీకృష్ణ హెచ్చరించారు. ప్రధాన రహదారులు, వీధుల్లో పశువుల సంచారంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పశువులు అకస్మాత్తుగా వాహనాల ముందుకు రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ప్రజల భద్రత దృష్ట్యా యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను రోడ్లపైకి వదలకుండా సొంత స్థలాల్లో లేదా సురక్షిత ప్రదేశాల్లో ఉంచుకోవాలని కోరారు. రోడ్లపై పశువులను వదిలే యజమానులకు నగరపాలక సంస్థ అధికారులు నోటీసులు జారీ చేసి, ఏడు రోజుల్లోగా పశువులు రోడ్లపైకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించనున్నట్లు కమిషనర్ తెలిపారు. గడువు ముగిసిన తర్వాత కూడా పశువులను రోడ్లపైకి వదిలితే మున్సిపల్ చట్టం-2019 ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్లపై విచ్చలవిడిగా సంచరించే పశువులను నగరపాలక సంస్థ సిబ్బంది పట్టుకుని గోశాలలకు తరలించడంతో పాటు, యజమానులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు, ప్రమాదాలకు కారణమయ్యేలా పశువులను రోడ్లపై వదలకుండా యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ కోరారు.

# బైలూర్ యోగీష్ ప్రభు ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం లో వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం







అయోధ్య రామ జన్మ భూమిలో తొలిసారి నిర్వహణ ఛత్రపతి శివాజీ పిఠశీ అధ్యక్షులు శ్రీ బైలూర్ యోగీష్ ప్రభు ఆధ్వర్యంలో ఇండియన్ వేదిక్ సైన్టిస్ట్ గా గుర్తింపు పొందిన బ్రహ్మశ్రీ ఈశ్వర,సుఖేష్ శర్మ,చేతుల మీదుగా ఆగమ శాస్త్ర ప్రకారంగా తెలుగు ఇంటి పద్దతిలో అయోధ్య రామ మందిరం లో తొలిసారి శ్రీ సీతా రామ కళ్యాణం అంగరంగ వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అయోధ్య మేయర్,గిరీష్ పతి త్రిపాఠి, శంకర్ స్వామి జీ,శ్రీ మణిదీప్ , శ్రీ కలిదిండి విశ్వనాథ్ రాజు తదితర ముఖ్య ప్రముఖులతో పాటు 200 మందికి పైగా భక్తులు పాల్గొనటం జరిగింది. ఈ విశయమై శ్రీ ఛత్రపతి శివాజీ పిఠశీ అధ్యక్షులు బైలూర్ యోగీష్ ప్రభు గారు మాట్లాడుతూ తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వం రావాలి. ఉత్తర ప్రదేశ్ లో యోగి ఆదిత్య నాథ్ మల్లి సీఎం కావాలి. భారత దేశంలో రామ రాజ్య స్థాపన జరిగి ధర్మ స్థాపన మళ్ళీ జరగాలి అని లోక కల్యాణార్థం సత్య సంకల్పం చేయడం జరిగింది అని వారి ఆనందాన్ని వ్యక్త వ్యక్తపరచడం జరిగింది...

# కలెక్టరేట్ ఎదురుగా మహాధర్నా చేపట్టిన తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ

**నల్గొండ ఆగస్టు 27(అన్వేషనేత్రం):-**



తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో డిటిఎఫ్ ఉపాధ్యాయ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో వార్ వారి కలెక్టరేట్ కార్యాలయాలలో జరిగిన ధర్నాలలో భాగంగా నల్లగొండలో కూడా ఈ ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. ఏడుకొండలు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం చేయాలని పి ఆర్ సి ని ప్రకటించాలని పెండింగ్లో ఉన్న డిఏ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ ని రద్దు చేయాలని, ఓ పి ఎస్ ని అమలు చేయాలని ,హెల్త్ కార్డ్స్ ని జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఈ జగతి టి వెంకటేశ్వర్లు పుష్ప, విజయ్ కుమార్, కుర్ఛీద్ మియా, వీరయ్య, లింగమల్లు, ప్రతాప్ రాజ్, నర్సిరెడ్డి,సరళ, చక్రధర్ రెడ్డి, సుధాకర్, సుమలత ఆండాలు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు హాజరై ఈ ధర్నాను విజయవంతం చేయడం జరిగింది ఈ ధర్నాను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఉద్యమాభివందనాలు తెలుపుతూ ఈ ధర్నాను ముగించారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే బలమైన పునాది:

## డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

**నల్లగొండ,ఆగస్టు 27 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ఓటు బలమైన పునాది అని నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అన్నారు. గురువారం మునుగోడు గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కైలాష్ నేత మాట్లాడుతూ సామాన్యులు, మధ్యతరగతి, పేదల ఓట్లు గల్లంతు కాకుండా కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు కృషి చేశారని అన్నారు. ఫలితంగా ఓటర్ల తొలగింపు జాబితాలో పేర్లు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తూ పేదల పార్టీగా కొనసాగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లో బీజేపీ కుట్రపూరిత చర్యల కారణంగా ప్రజాస్వామ్యానికి నష్టం జరిగిందని ఆరోపించారు. తెలంగాణలోనూ బీజేపీ ద్వంద్వ వైఖరిని సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా కొనసాగుతున్న ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులపై బూత్ స్థాయి ఏజెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాబితాలో పేర్లు లేని, క్రమరహితంగా నమోదైన ఓటర్లకు సరైన సమాచారం అందించి వారి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేయాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో రేవంత్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా



బాధ్యతలు చేపడతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మునుగోడు తహసీల్దార్ నేలపట్ల నరేశ్, సర్పంచ్ పాలకూరి రమాదేవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, ముచ్చపోతుల శ్రీను, ఆరేలా సైదులు, మధు ప్రసాద్, సాధల కళ్యాణి, పందుల గంగాధర్, బీసం గంగరాజు, కాటం వెంకన్న, గ్రిగొరీతో పాటు బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు చెక్.. ఎన్‌హెచ్-65 విస్తరణకు కసరత్తు.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ, ఆగష్టు 27 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**



హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి-65పై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చేపడుతున్న చర్యలను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్షించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జాతీయ రహదారి-65పై గుర్తించిన 17 ప్రమాదకర ప్రాంతాల్లో నిర్మిస్తున్న వంతెనల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. చిట్యాల వంతెనను ఈ దసరా నాటికి, మిగిలిన వంతెనలను డిసెంబరు చివరి నాటికి పూర్తి చేసి, సంక్రాంతి నాటికి వాహన రాకపోకలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రహదారులపై రక్షణ కంచెలు, ఎత్తైన దీపాలు, ఇతర భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను ఆదేశించారు. పశువులు, ఇతర మూగజీవాలు రహదారిపైకి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలను శాశ్వతంగా నివారించాలంటే హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి-65ను 6౦2 వరుసలుగా విస్తరించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ విస్తరణ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిసినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎలాంటి బేషజాలకు తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులతో కలిసి మరోసారి నితిన్ గడ్కరీని, అవసరమైతే ప్రధానమంత్రిని కలిసి జాతీయ రహదారి-65 విస్తరణతో పాటు ఇతర జాతీయ రహదారి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కోరతామని తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

## పీఆర్సీ అమలు, 6 డీఏల విడుదల, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు డిమాండ్

నల్గొండ, ఆగస్టు 27 (అన్వేషనేత్రం ప్రతినిధి): ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాధర్నా విజయవంతమైంది. వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, గెజిటెడ్, నాలుగో తరగతి, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లపై ఐక్యంగా గళమెత్తారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలను నెలల తరబడి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నప్పటికీ పరిష్కారం లభించకపోవడంతోనే మహాధర్నా నిర్వహించాల్సి వచ్చిందని నాయకులు తెలిపారు. పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థంగా అమలు చేసి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని కోరారు. ఉద్యోగుల ఇతర పెండింగ్ సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నా కేవలం నిరసన కార్యక్రమం కాదని, ఉద్యోగుల సహనానికి హద్దు ఉందనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసే కార్యక్రమమని నాయకులు పేర్కొన్నారు. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యోగులు ఇకపై మరింత ఉధృతమైన ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరుకోవడం లేదని, అయితే హక్కుల సాధన విషయంలో మాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని టీజీఈజేఏసీ డిమాండ్ చేసింది. సమస్యలను ఇంకా నిర్లక్ష్యం చేస్తే గురువారం జరిగిన మహాధర్నా మరింత పెద్ద ఉద్యమానికి నాంది అవుతుందని హెచ్చరించింది. ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణతో తదుపరి దశలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేసింది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఇక ఒక్కరోజు ఆలస్యం కూడా సహించేది లేదని తేల్చిచెప్పింది. మహాధర్నాలో టీజీఈజేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి, కన్వీనర్ బి. యాదయ్యతో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు నారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, భిక్షం, వెంకటేష్, అంజిరెడ్డి, శ్రీనివాస్, రమేష్, రాంబాబు, యాకూబ్‌నాయక్, యాదగిరి, జయరావు, జమీరుద్దీన్, జి. వెంకట్రెడ్డి, కె. మనోజ్ ప్రదీప్, రాములు, సత్యనారాయణ, శక్తీష్‌చంద్ర, జనార్ధన్, పి. వెంకటేశం, హలీం, కాసీం, భిక్షపతి, సోమేశ్‌కుమార్, విద్యాసాగర్, కరుణగౌడ్, రంధేవు, నరేష్, రమ్యసుధ, సుమలత, సతీష్, మధు, లక్ష్మి, సునీత, షఫీ తదితరులు పాల్గొన్నారు. టీఎన్‌జీవో, టీజీవో అనుబంధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, డీఆర్‌డీఏ, పోలీస్, గురుకుల ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాకు మద్దతు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని టీజీఈజేఏసీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఇంకా జాప్యం చేస్తే ఉద్యోగుల్లో అసంతృప్తి మరింత పెరిగి, తదుపరి దశ ఉద్యమాలకు దారితీసే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించింది. ఆ పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులకు న్యాయం చేయాలని, హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని టీజీఈజేఏసీ నాయకులు తెలిపారు.



RNI.No. TELTEL/2010/32434
# అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్స్ అరెస్ట్

పాకిస్తాన్‌తో రెండో టెస్ట్ ప్రారంభం కావడానికి ముందే ఇంగ్లాండ్ క్రికెట్ జట్టులో తీవ్ర కలకలం చెలరేగింది. ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్స్ శనివారం రాత్రి డెర్బీలోని ఒక నైట్‌క్లబ్ వద్ద జరిగిన గొడవలో ఇరుక్కున్నాడు. పోలీసులు అతడి చేతులకు బేడీలు వేసి క్లబ్ నుంచి బయటకు తీసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా హల్చల్ చేస్తున్నాయి. డెర్బీషైర్‌తో జరిగిన కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో దర్హామ్ తరఫున ఆడిన కార్స్, తన సహచర బౌలర్ మాథ్యూ పాట్స్ తో కలిసి నైట్‌క్లబ్‌కు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ వ్యవహారంపై ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) అధికారికంగా స్పందిస్తూ సమగ్ర విచారణ జరుపుతున్నట్లు తెలిపింది. డెర్బీలో జరిగిన కౌంటీ మ్యాచ్‌లో దర్హామ్ జట్టు 338 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత ఈ ఘటన చోటు చేసుకుంది. 31 ఏళ్ల బ్రైడన్ కార్స్ క్లబ్ లో గొడవకు దిగడంతో పోలీసులు నేరుగా రంగంలోకి దిగి అతడిని అరెస్టు చేశారు. "గత రాత్రి డెర్బీలో జరిగిన సంఘటన మా దృష్టికి వచ్చింది. దీనిపై ప్రస్తుతం దర్యాప్తు స్టార్ట్ అయింది, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం" అని ఈసీబీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వీడియో బయటకు రావడంతో ఇంగ్లాండ్ క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆస్ట్రేలియా పర్యటనలో జరిగిన 2025-26 యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ ఘోరంగా ఓడినప్పటికీ, బ్రైడన్ కార్స్ 22 వికెట్లతో అద్భుతంగా రాణించాడు. ప్రస్తుతం పాకిస్తాన్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు టెస్టుల కోసం ఎంపిక చేసిన ఇంగ్లాండ్ స్క్వాడ్‌లో కార్స్ చోటు దక్కించుకున్నాడు. లీడ్స్ వేదికగా జరిగిన మొదటి టెస్టులో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 103 పరుగులతో గెలిచినప్పటికీ అతడికి తుది జట్టులో చోటు లభించలేదు. లార్డ్స్ వేదికగా గురువారం నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానున్న సమయంలో ఈ నైట్‌క్లబ్ వివాదం బయటపడటం జట్టు మేనేజ్‌మెంట్‌కు పెద్ద తలనొప్పిగా మారిందనడంలో సందేహం లేదు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా టూర్లలో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, గస్ అట్కిన్సన్ వంటి ప్లేయర్లు నైట్‌క్లబ్ వివాదాల్లో చిక్కుకోవడంతో గతంలో రాత్రిపూట కర్ఫ్యూ నిబంధనను అమలు చేశారు. అయితే బెన్ స్టోక్స్ రిటైర్మెంట్ తర్వాత టెస్ట్ కెప్టెన్సీని మళ్లీ చేపట్టిన జో రూట్ ఇటీవల కర్ఫ్యూ నిబంధనలను సులభతరం చేశాడు. "ప్లేయర్లు అందరూ ఎదిగిన వ్యక్తులు, మైదానం వెలుపల బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో వారికి తెలుసు" అని రూట్ చెప్పిన కొద్ది రోజులకే బ్రైడన్ కార్స్ పోలీసులకు దొరికిపోవడం జట్టు క్రమశిక్షణపై అంతా వేలెత్తి చూపిస్తున్నారు.

# యశస్వి జైస్వాల్‌కు భారీ ఊరట!

టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు భారీ ఊరట లభించింది. శ్రీలంక ప్లేయర్ అసిత ఫెర్నాండోతో గొడవ పడిన ఘటనలో ఐసీసీ జరిమానాతో సరిపెట్టింది. యశస్వి జైస్వాల్‌తో పాటు అసిత ఫెర్నాండో మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. ఈ ఘటనలో యశస్వి జైస్వాల్‌దే తప్పంటూ మాజీ క్రికెటర్లు, కామెంటేటర్లు తీర్పు ఇచ్చారు. దాంతో యశస్వి జైస్వాల్‌పై నిషేధం పడుతుందని అంతా అనుకున్నారు. కానీ మ్యాచ్ రిఫరీ లెవెల్-1 నేరంగా పరిగణించి రూల్స్ ప్రకారం చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలకు సంబంధించి ఐసీసీ ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఆదివారం కొలంబో వేదికగా మొదలైన రెండో టెస్ట్ తొలి రోజున ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవెల్ 1 రూల్‌ను ఉల్లంఘించిన శ్రీలంక పేసర్ అసితా ఫెర్నాండో, భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ల మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ మ్యాచ్ రిఫరీ చర్యలు తీసుకున్నారు. ఆర్టికల్ 2.12 ప్రకారం ఒక ప్లేయర్, సపోర్ట్ స్టాఫ్, అంపైర్‌తో భౌతిక ఘర్షణకు దిగడం నేరం.మ్యాచ్ ఫీజు కోతతో పాటు చెరో డీ మెరిట్ పాయింట్ కేటాయించారు. తమ తప్పులను ఫెర్నాండో, జైస్వాల్ అంగీకరించారు. దాంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే ఈ శిక్షలు ఖరారు చేస్తున్నాం. లెవెల్ 1 ఉల్లంఘనకు పాల్పడినప్పుడు కనీస శిక్షగా హెచ్చరిక, గరిష్టంగా ఆటగాడి మ్యాచ్ ఫీజులో 50 శాతం, ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్స్ ఉంటాయి.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. కొలంబో వేదికగా ఆదివారం ప్రారంభమైన రెండో టెస్ట్‌లో యశస్వి జైస్వాల్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. అసిత ఫెర్నాండో వేసిన ఒకే ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు బాదాడు. ఆ తర్వాత ఫెర్నాండో ఒక అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను 45 పరుగుల వద్ద క్లీన్ బౌల్డ్ చేశాడు. వికెట్ తీసిన అనంతరం ఫెర్నాండో అత్యుత్సాహంగా సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఈ క్రమంలో అతను ఏదో మాట అన్నాడు. అది విన్న జైస్వాల్ ఆగ్రహంతో అతనిపైకి దూసుకెళ్లాడు. ఒకరికొకరు ఎదురెదురుగా నిలబడి నోరుపారేసుకున్నారు. ఈ క్రమంలో జైస్వాల్ హెల్మెట్ ఫెర్నాండో నుదుటికి తాకింది. దాంతో శ్రీలంక కెప్టెన్ ధనంజయ డిసిల్వా, వైస్ కెప్టెన్ కమిందు మెండీస్ జోక్యం చేసుకొని ఇద్దర్నీ విడదీసాడు.



# సీఎస్‌కే కోచ్‌గా దినేశ్ కార్తీక్‌ను నియమించండి

టీమిండియా మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్‌ను చెన్నైసూపర్ కింగ్స్(సీఎస్‌కే) హెడ్ కోచ్‌గా నియమించాలని ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్ సూచించాడు. ఐదు సార్లు ఛాంపియన్ అయిన సీఎస్‌కేకు విదేశీ కోచ్‌ల కంటే స్థానిక వ్యక్తులే మెరుగైన సేవలు అందించగలరని మాథ్యూ హేడెన్ అభిప్రాయపడ్డాడు.చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) హెడ్ కోచ్‌గా 18 ఏళ్ల పాటు సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ఇటీవలే ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. అతను ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టగా.. సీఎస్‌కే నయా హెడ్ కోచ్ కోసం అన్వేషణ మొదలుపెట్టింది.తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన మాథ్యూ హేడెన్.. స్టీఫెన్ ఫ్లెమింగ్‌ను తప్పించడం సాహోసోపేతమైన నిర్ణయంగా పేర్కొన్నాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన మాథ్యూ హేడెన్.. దినేష్ కార్తీక్‌కు హెడ్ కోచ్ పదవి బాధ్యతలు ఇవ్వాలని చెప్పాడు. 'సీఎస్‌కే వంటి పెద్ద జట్టుకు విదేశీ కోచ్ కోచ్ కంటే స్థానిక నేపథ్యం ఉన్న కోచ్ మరింత అనుకూలంగా ఉంటారు. దినేష్ కార్తీక్‌కు చెన్నై క్రికెట్ సంస్కృతి బాగా తెలుసు. కాబట్టి సీఎస్‌కే హెడ్ కోచ్ పదవికి దినేష్ కార్తీక్ సరైన వ్యక్తి. ఐపీఎల్ నుంచి రిటైర్ అయిన తర్వాత దినేశ్ కార్తీక్.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి బ్యాటింగ్ కోచ్, కన్సల్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మార్గదర్శకత్వంలో ఆర్‌సీబీ 2025లో తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకోవడమే కాకుండా ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ టైటిల్ నిలబెట్టుకుంది. సీఎస్‌కే హెడ్ కోచ్ పదవి చేపట్టేందుకు దినేష్ కార్తీక్ సరిగ్గా సరిపోతాడు.'అని మాథ్యూ హేడెన్ చెప్పుకొచ్చాడు. కొత్త కోచ్ ఎంపికపై సీఎస్‌కే ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ పలువురు మాజీ ఆటగాళ్ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి.ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ పేరు బలంగా వినిపిస్తోంది. ఫ్లెమింగ్ పర్యవేక్షణలో ఐదు టైటిళ్లు గెలిచిన సీఎస్‌కే.. గత మూడు సీజన్లలో దారుణంగా విఫలమైంది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరలేకపోయింది. దాంతోనే అతన్ని సీఎస్‌కే తప్పించింది.


RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం

మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని సంబరాలు చేసుకుంటున్నారు.



# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల

లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విఘ్న ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.

# టాక్సిక్ టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434